మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 9 జనవరి 2024 పేజీలు 8

## ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ

# వేగంగా చేపట్టాలి

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లాలలో ప్రజాపాలన సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులను వేగంగా కంప్యూటరీకరణ చేపట్టాలని, సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్‌లకు ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ డా.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో ప్రజా పాలన ధరకాస్తుల కంప్యూటరీకరణ, కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం, యాసంగి,పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ముఖ్య కార్యదర్శి శాంత కుమారి, ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల కమిషనర్ డిఎస్ చౌహన్‌లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం, యాసంగి 22-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, డైలీ టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన(6) గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కంప్యూటరికరీణను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి ఎం. సంతోష్ సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు, మంత్రిగారి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటవెంటనే చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా లో పెండింగ్ ఉన్న ప్యాడి ఏ మిల్లులో ఎంత పెండింగ్ ఉంది పూర్తి వివరాలు ఇవ్వాలని, మిల్లు వారిగా లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులను ప్రతి రోజు తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు,) అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్ రెవెన్యూ), డిపిఎస్‌ఓ రేవతి, డిఎం సివిల్ సప్లై విమల. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నా రు.



## రాష్ట్రస్థాయి ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి

# అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### - జిల్లా కలెక్టర్ జి రవినాయక్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం సైతం భూములకు సంబంధించిన ఫిర్యాదులు, ఇతర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. అధికారులు ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ వాటిని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మండలస్థాయిలో ఉండే సమస్యలకు సంబంధించి సంబంధిత తాసిల్దార్లు,ఎంపీడీఓలతో మాట్లాడుతూ ఫిర్యాదులపై చర్యలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా ప్రజా పాలన ద్వారా స్వీకరించిన డేటా ఆన్లైన్ నమోదు నాణ్యతగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలో తప్పులకు ఆస్కారం ఇవ్వద్దని తెలిపారు. ప్రతిరోజు ఉదయం త్వరగా డేటా నమోదు చేసి సాధ్యమైనంత త్వరగా

మిగతా 2లో

# సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్.. మా నినాదం..

- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం
- కేంద్ర ప్రభుత్వ పథకాలను పేదలకు అందేలా చేయడమే మా ధ్యేయం
- వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే ప్రచారకర్తలని, అర్హత ఉన్న ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాల లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ అన్నారు. బాలానగర్ మండలం చెన్నంగుల తండాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను చేర్చే లక్ష్యంతో... వికసిత భారత్ సంకల్ప యాత్రను ప్రధానమంత్రి నవంబర్ 15న జార?ండ్‌లోని ఖుంటి నుండి ప్రారంభించారని ఆయన అన్నారు. వికసిత భారత్ సంకల్ప యాత్ర కింద అక్కడికక్కడే అందించే సేవల్లో భాగంగా, గ్రామ పంచాయతీలలో ఐఈసి వ్యాన్‌లను నిలిపి ఆ ప్రదేశాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివక్షకు తావులేకుండా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధాని విశేష కృషి

మిగతా 2లో

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 51 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు, పేదప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో



# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### కోయిల్‌సాగర్ సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం లోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద ఉన్నతువంటి రైతులకు యాసంగి పంటకు కుడి, ఎడమ కాలువల ద్వారా సోమవారం నాడు సాగు నీటిని విడుదల చెసిన ఎమ్మెల్యేలు .దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డిలు కలిసి సాగునీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లు మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు,గతంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నిర్మించిందని,ఇప్పటికి 60 ఏళ్ళు గడుస్తున్న చెక్కుచెదరలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఏడాదికే పగుళ్లు వచ్చి, కుంగిపోయిందన్నారు. కాళేశ్వరం పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల ప్రజా సంపద కొల్లగొట్టిందన్నారు. కోయిల్ సాగర్ గ్రావిటీ కెనాల్ ద్వారా గద్దెగూడెం, వెంకటయ పల్లి మీదిగా 12 గ్రామాలకు నీటిని అందించే కెనాల్ పనులు త్వరలో పూర్తిచేసి జూన్ నాటికి నీటిని అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
మంగళవారం
9 జనవరి 2024

## అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిచేసేలా ఆపరేటర్లను ఆదేశించాలని అన్నారు. రాష్ట్ర స్థాయి నుండి వచ్చే ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటిని పరిష్కరించాలని, రేపటిలోగా అన్ని ఫిర్యాదులను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ .మోహన్ రావు, డిఆర్డిఓ యాదయ్య, జెడ్పిసిఈవో జ్యోతి,స్పెషల్ కలెక్టర్ నటరాజ్,జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పేదల సంక్షేమమే లక్ష్యంగా ఒక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు, ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, జడ్పిటిసి భరత్ ప్రసాద్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, తహసిల్దార్ ఇబ్రహీం, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, ఎజాస్, బాలు నాయక్, హుమ్లి హనుమ నాయక్, లక్ష్మీ రాంరెడ్డి, చందన శ్రీధర్ రెడ్డి, విజయలక్ష్మి బుచ్చయ్య, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆశాదీప్ రెడ్డి, రమణారెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సతీష్, సంజీవ్ యాదవ్, శేఖర్, గోపాల్, జిల్లెల్ల రాములు, పాండురంగారెడ్డి, సురేందర్ రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్.. మా నినాదం..

(మొదటి పేజీ తరువాయి)



చేస్తున్నారని శాంతి కుమార్ అన్నారు. ప్రతి పేదవాని అభివృద్ధికీ అన్ని సదుపాయాలూ అందించాలనే ఉద్దేశంతో వివిధ విధానాలు, పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఒక పథకానికి 100 మంది లబ్ధిదారులుంటే 100 మందికీ కూడా ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా మోదీ గ్యారెంటీ వ్యాన్ గ్రామ గ్రామానికీ వెళుతోందన్నారు. నవభారత నిర్మాణంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఔన్నత్యంపై ప్రధాని నరేంద్రమోదీ సందేశాన్ని ప్రజలతో కలిసి శాంతి కుమార్ విన్నారు. అలాగే మోదీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం తీసుకొచ్చిన డ్రోన్ టెక్నాలజీ ద్వారా ఎరువుల, విత్తనాలు చల్లే విధానాన్ని అధికారుల ద్వారా గ్రామస్తులకు వివరించగా శాంతి కుమార్ కార్యక్రమాన్ని స్థానికులతో కలిసి తిలకించారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

నిరుపేదలైన అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రాజెక్టు అధికారులతో కలిసిబోట్‌లో ప్రయాణిచారు. ఇంతకుముందు ఇద్దరు ఎమ్మెల్యేలను. కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ యువ నాయకులు తదితరులు ఉన్నారు.

# కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని రైస్ మిల్లులు వారి రోజువారీ మిల్లింగ్ సామర్థ్యం మేరకు మిల్లింగ్ చేసి కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సివిల్ సప్లై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సి.యం.ఆర్ ధాన్యం సేకరణ, ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన ద్వారా స్వీకరించిన అభయ హస్తం దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో వనపర్తి కలెక్టర్ తేజస్ పాల్గొన్నారు. రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకొని మిల్లింగ్ చేయకుండా ఎఫ్.సి.ఐకి ఇవ్వాల్సిన ధాన్యం ఇవ్వకపోవడం వల్ల రాష్టానికి ఆర్థిక ఇబ్బందులూ వస్తున్నాయని, జనవరి 31 లోగా ఆయా జిల్లాల వారీగా ఇవ్వాల్సిన బియ్యాన్ని ఎఫ్.సి.ఐ కి అందించే విధంగా రోజువారీ కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. ఎక్కడైనా పిడియఫ్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లర్లు వారి సామర్థ్యం మేరకు మిల్లు ఆడించి యుద్ధప్రాతిపదికన ఎఫ్.సి.ఐ. సివిల్ సప్లై కు బియ్యం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సివిల్ సప్లై అధికారులను ఆదేశిస్తూ రైస్ మిల్లులు తమ సామర్థ్యం మేరకు మిల్లింగ్ చేసి ఎరోజుకు ఆరోజు ఎఫ్.సి.ఐ.కి బియ్యం పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేసే మిల్లుల పై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన ద్వారా సేకరించిన అభయ హస్తం దరఖాస్తులను డిజిటల్ లైజేశన్ చేసే ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా అన్ని దరఖాస్తులు ఆన్లైన్ లో అప్లోడ్ చేసే ప్రక్రియ పూర్తి అవుతుందని తెలియజేశారు. హైదరాబాద్ నుండి సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్, ఇతర కార్యదర్శులు పాల్గొనగా జిల్లా నుండి అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి కొండల్ రావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదులను త్వరగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్




**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ధరణీ లో 20 ధరఖాస్తులు వచ్చాయని చెప్పారు. విద్యాశాఖ కు 02, పంచాయతీ రాజ్ శాఖ కు ఒకటి చొప్పున ధరఖాస్తులు వచ్చాయని ఆయా శాఖధికారులు వంటనే సమస్యలను విశ్లేషించడానికి కృషి చేయాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు సమర్పించే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫిర్యాదులను పెండింగ్లో ఉంచవద్దని ,ఇదే విషయాన్ని మండల, గ్రామస్థాయిలో ఉన్న అధికారులకు సైతం తెలియజేసి అక్కడికక్కడే ప్రజల ఫిర్యాదులను పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దీనివల్ల ఫిర్యాదుదారులకు వారి సమస్య తక్షణమే పరిష్కారం కావడం వల్ల మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సోమవారం సైతం ఎప్పటిలాగే భూములకు సంబంధించిన సమస్యలు, ఉద్యోగం, ఉపాధి ,పెన్షన్ మంజూరు తదిత అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. రెవిన్యూ అధనపు కలెక్టర్ కె. సీతారామ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డి ఆర్డి ఓ నర్సింగ్ రావు డిడబ్లూఓ అధికారిణి వెంకట లక్ష్మీ, జిల్లా ఎస్సీ, బీసీ వెల్ఫేర్ అధికారులు రాం లాల్, శ్రీధర్, అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# దొంగలను గుర్తించి ప్రజల సొత్తును అందజేయాలి

## - బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి





**వెల్దండ.** ఇటీవల మండల పరిధిలోని కోట్ర గ్రామంలో రాత్రి సమయంలో తాళాలు వేసిన 16. ఇళ్లలో దొంగలు పడి ప్రజల సొమ్ము దోచుక పోవడంతో. సోమవారం బీసీ కమిషన్ మాజీ సభ్యులు. ఆచారి. నియోజకవర్గ బిజెపి ప్రతినిధుల బృందంతో నాయకులు కొట్రగ్రామంలో బాధితులను పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి చర్యలు చేపట్టాలి అని ఆయన సూచించారు అదేవిధంగా ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని. యువకులు రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించాలని. ఎవరైనా ఇతర ప్రాంతాలకు వెళ్తే పక్కింటి వారికి సమాచారం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యన్నం శేఖర్ రెడ్డి. విజేందర్ రెడ్డి. బాలస్వామి గుప్తా జంగయ్య యాదవ్. నక్కెర కంటి శ్రీనివాసులు. మోహన్ రెడ్డి. సిద్దు. దుర్గాపురం యాదయ్య. విష్ణు గౌడ్. శ్రీనివాసులు. లాలు .కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి

**శ్రీరంగాపూర్, మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలంలోని ప్రజలు సైబర్ నేరగాళ్లపై జాగ్రత్తగా ఉండాలని స్థానిక ఎస్సై వెంకటస్వామి సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో చాలామంది రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకం కోసం దరఖాస్తులు చేసుకొని అధికారులకు ఇచ్చామన్నారు. ఇదే అదనుగా చేసుకొని సైబర్ మోసగాళ్లు మీకు ఇల్లు వచ్చింది మహాలక్ష్మి పథకం డబ్బులు బ్యాంక్ అకౌంట్ లో పడాలంటే మీ మొబైల్ కి వచ్చే ఓటీపీ నెంబర్ చెప్పమని అడిగితే ఎవరు వారికి ఓటిపిని చెప్పవద్దన్నారు. ఎవరైనా ఓటీపీ చెప్పినట్లయితే మీ అకౌంట్లో డబ్బులు ఓటిపి ద్వారా ట్రాన్స్ఫర్ చేసుకుంటారని వివరించారు. కనుక ప్రజలు తమకు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి బ్యాంకు వివరాలు అడిగితే చెప్పవద్దని వారు సూచించారు. అదేవిధంగా వాట్సాప్ లో గుర్తు తెలియని వ్యక్తులు మీ ఫోన్లకి ఏమైనా ఆన్లైన్ లింకులు పంపిన వాటిని ఓపెన్ చేయవద్దని శ్రీరంగాపూర్ మండల ఎస్ఐ ప్రజలకు సూచించారు.

## ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి



**గద్వాల మేజర్‌న్యూస్:** పోలీస్‌స్టేషన్‌లకు వచ్చేప్రతి ఫిర్యాదును వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పరిశీలించి చట్ట ప్రకారం పరిష్కరించాలని జిల్లా అదనపు ఎస్పీ ఎన్. రవి పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రివేన్స్ డే కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ జిల్లా అదనపు ఎస్పీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో భూ వివాదాలు, కుటుంబ తగాదాలు వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. 13 ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబందించి ఐదు, వేదింపులకు సంభందించి మూడు, గొడవలకు సంబందించి ఒకటి, చీటింగ్ కు సంభందించి మూడు, ఇతర అంశాలకు సంబంధించి ఒక్క పిర్యాదు వచ్చినట్లు వివరించారు.

## ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత కేసు నమోదు : ఎస్సై.ఆర్ .శేఖర్



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల పై తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు సోమవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సీతారాంపేట గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ రెడ్డి యుగంధర్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు మన్నెవాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా 2. ట్రాక్టర్ల పై ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి నట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.

## ఆన్లైన్‌లో అప్డేట్ చేస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని మోడల్ డిగ్రీ కాలేజీలో ఆన్లైన్ లో అప్డేట్ చేస్తున్న ప్రజా పాలన దరఖాస్తులను సోమవారం సిడిఎంఏ జాయింట్ డెరైక్టర్ పి, శ్రీధర్ పరిశీలించారు. డాటాఎంట్రీ ఆన్ లైన్ లో పొందుపర్చే విధానం పై పలు సూచనలు సలహాలు ఇచ్చారు, ఇలాంటి తప్పులకు తావు లేకుండా డాటా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లకు సూచించారు, మున్సిపల్ చైర్మన్ సత్యం, కమిషనర్ ఆశ్రిత్ కుమార్, కౌన్సిలర్ సైదు బాబు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీ రామ విగ్రహ ప్రాణ ప్రతిష్టకు సిద్దిలింగేశ్వర స్వామికి ఆహ్వానం



**మాగనూర్ మేజర్‌న్యూస్:** జనవరి8 అయోధ్య శ్రీరామచంద్ర భగవాన్ విగ్రహప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమానికి మాగనూర్ మండలం నేరేడుగం పీఠాధిపతి పంచమ సిద్ధలింగ మహాస్వామినీ శ్రీరామ తీర్థ ట్రస్ట్ ఆహ్వానించింది. స్వామీజీకి ఆహ్వానం అందడంతో తెలంగాణ రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పండరినాథ్ ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రాష్ట్ర ప్రచార ప్రముఖ పగుడాకుల బాలస్వామి దుర్గావాయిని రాష్ట్ర కన్వీనర్ వాణి సక్కుబాయి బిజెపి నాయకులు గంగాధర్ గౌడ్‌లు స్వామివారిని సోమవారం ఘనంగా సన్మానించారు.వారికి రాములవారి అక్షింతలు అందజేశారు అనంతరం పంచమా సిద్ధ లింగ మహాస్వామి విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులను సన్మానించారు, ఈ కార్యక్రమంలో బిజెపి ఉట్కూరు మండల అధ్యక్షులు రమేష్ విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ బిజెపి నాయకులు మల్లేష్ వినోద్ చంద్రశేఖర్ రెడ్డి మహేష్ బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నకిలీ మందుల మకిలీ

- కంపెనీల పేరుతో నకిలీ విక్రయం - పోలీసుల అదుపులో నిందితులు
- వివరాలు వెల్లడించిన అదనపు ఎస్పీ ఎన్ రవి



**గద్వాల మేజర్ న్యూస్ :** రైతులు మిరప పంట తెగుళ్లకు ఉపయోగించే నీలి మందులను కంపెనీ పేరుతో నకిలీ మందులు విక్రయిస్తున్న వారిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఎన్ రవి వెల్లడించిన వివరాల ప్రకారం. ఇటిక్యాల, ఐజ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ట్రేసర్, డెలిగేట్ అనే కంపెనీలకు చెందిన మిరప పంటల తెగుళ్ళకు ఉపయోగించే నీలి మందులు కంపినీల పేరుతో నకిలీ మందులు అమ్ముతున్న నిందితులపై ఐజ పోలీస్ స్టేషన్లో 6గురి పై, ఇటిక్యాల పోలీస్టేషన్ లో-7గురి పై కేసులు నమోదు చేశారు. వారినుండి వారి నుండి ట్రేసెర్-10 బాటిల్స్ (ఒక్కొక్కటి180ఎంఎల్), డెలిగేట్-10 బాటిల్స్ (ఒక్కొక్కటి180ఎంఎల్) స్వాదినం చేసుకున్నారు. అమాయక రైతులను ఆసరాగా చేసుకుని నకిలీ మందులు అమ్ముతున్న సాతర్ల గ్రామ%శీ% ఇటిక్యాల మండలానికి చెందిన శ్రీనివాస అగ్రో ట్రేడర్స్ డీలర్, ఐజ పట్టణం లోని జై కిషాన్ ఎంటర్ ప్రిజెస్ డీలర్లపై కంపెనీ నిర్వహకుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశారు. అందుకు సహకరించిన మరో 6 గురి పై విచారణ అనంతరం కేసులు నమోదు చేసి 41 సీఆర్పిసి నోటీస్ లు జారీ చేశారు. ట్రేసెర్, డెలిగేట్ మందుల కంపెనీ వారు ఐజ, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లకు వచ్చి కొందరు వ్యక్తులు వారి పెస్టి సైడ్ షాప్స్ అయిన ఐజ లోని జై కిసాన్ ఎంటర్ ప్రైజేస్, ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామం లోని శ్రీనివాస ఆగ్రో ట్రేడర్స్ వారు మిరప పంటల తెగుళ్ళకు ఉపయోగించే నీలి మందులు నకిలీవి మా కంపెనీ పేర్లతో అమ్ముతున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐజ పట్టణ పోలీసులు ఐజ పట్టణము లోని జై కిసాన్ ఎంటర్ ప్రైజేస్ షాప్ లో, ఇటిక్యాల పోలీసులు సాతర్ల గ్రామం లోని శ్రీనివాస ఆగ్రో ట్రేడర్స్ విచారించి చూడగా నిజమైన కంపనీ పేర్లుగా ఉన్నప్పటికీ బార్ కోడ్, స్కాన్ లను పరిశీలించగా నకిలి మందులను అమ్ముతున్నట్లు వారి పై కేసులు నమోదు చేయడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ రితిరాజ్ ఇట్టి కేసులో అవి ఎక్కడ నుండి వస్తున్నాయి, ఎవరు సప్లయ్ చేస్తున్నారు, విటి వెనుక ఎవరెవరు ఉన్నారనే విషయాలను చేదించాలని ఆదేశించగా. సిసిఎస్ అధికారులు సిబ్బంది ఆయా షాప్ ల ఒనర్లను విచారించగా వారు జావేద్ జమిల్ అనే వ్యక్తి దగ్గర తీసుక వచ్చి ఆమ్ముతున్నట్లు గా గుర్తించడం జరిగింది. ( ఇందులో ఐజ షాప్ కు జావేద్ జమిల్ నేరుగా ఇవ్వగా, ఇటిక్యాల మండలం లోని సాతర్ల షాప్ కు జావీద్ హుస్సైన్ ద్వారా ఇచ్చినట్లు గుర్తించడం జరిగింది) , జావేద్ జమిల్ తండ్రి ఇస్మాయిల్, పులికల్ గ్రామం, ఐజ మండలం ను విచారించగా, అతను ఇట్టి పేరు గల మందులను ఇండియా మర్ట్ అనే యాప్ లో తరచూ సెర్చ్ చేయగా విజయ్ కుమార్ అనే వ్యక్తి జావేద్ జమిల్ కు ఫోన్ చేసి తను సెర్చ్ చేసే పెస్టిసైడ్ లను తక్కువ ధరకు కంపనీ మందులను ఆన్లైన్ లో తాము అందిస్తామని చెప్పి బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు వేపించుకొని సప్లయ్ చేస్తున్నట్లు గా గుర్తించడం జరిగింది. విజయ్ కుమార్ అనే వ్యక్తి విష్ణు వర్ధన్ రెడ్డి అనే వ్యక్తి దగ్గర తీసుక వచ్చి అమ్మ్మాతున్నట్లు గా గుర్తించారు. అలాగే విష్ణు వర్ధన్ రెడ్డి రాజస్థాన్ కు చెందిన అంకిత్ లాటి, మరియు మధ్యప్రదేశ్ కు చెందిన సునైన కార్యం ల దగ్గర తీసుకువచ్చి సప్లయ్ చేస్తున్నట్లు గుర్తించడం జరిగింది. వీరిపై కేసు నమోదు చేశామన్నారు. నిందితుల్లో అంకిత్ లాటి, సునైన కార్యంలు పరారీలో ఉన్నారు. మిగిలిన వారికి 41 సీఆర్పిసి నోటీస్ లు జారీచేయడం జరిగింది. త్వరలో వారిని కూడ అరెస్ట్ చేయటం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవి సూచనలతో డిఎస్పి పి.వెంకటేశ్వర్లు స్వియ పర్యవేక్షణలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ రామ స్వామి ఆద్వర్యంలో ఐజ ఎస్సై నరేశ్, ఇటిక్యాల ఎస్సై అశోక్ బాబు, సిసిఎస్ సిబ్బంది టెక్నికల్ ఎవిడెన్స్ ఆదారంగా చేసుకొని నేరాన్ని ఛేదించినట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

**రైతులకు సూచన :** రైతులు పెస్టిసైడ్ మందులు కొనేటప్పుడు జాగ్రత్త వహించాలి,కంపనీ రెట్లకన్న తక్కువ ధరకు ఇస్తున్నమంటే ఎవరిని నమ్మవద్దు, రైతులు షాప్సలలో మందులు కొన్నప్పుడు తప్పని సరిగా రశీదు పొందాలి. షాప్స యజమానులు కూడా కేవలం కంపనీ మందులను కంపనీ డీలర్ల దగ్గరే మాత్రమే తీసుకొని అమ్మాలి, ఆన్లైన్, గుర్తింపు లేని డీలర్ల దగ్గర పెస్టిసైడ్ కొనుగోలు చేసి కేసులో ఇరుక్కోవద్దని జిల్లా ఎస్పీ షాప్స యజమానులకు సూచించారు.

# భవిష్యత్తు, లక్ష్యం నిర్ధేశించుకుని చదవండి

- అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ - పదవ తరగతి విద్యార్థులకుప్రేరణ సందేశం



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్ :** విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ గ్రామీణ ఉన్నత పాఠశాలల పదవతరగతి విద్యార్థుల ప్రేరణ సదస్సులో అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు. పదవతరగతి తర్వాత ఏరంగంలోకి వెళ్ళాలన్న స్పష్టత విద్యార్థులకు ఉండాలని ఏ కోర్సు చదవాలో నిర్ణయం తీసుకుని ఆ అంశానికి సంబంధించిన జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అన్నారు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ మాట్లాడుతూ, పదవతరగతి పలితాలలో రాష్ట్ర స్థాయిలో జిల్లాను ముందు నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలపై అవగాహన కల్పించేందుకు విషయ నిపుణులతో ప్రత్యేక స్టడీ మెటీరియల్ ను రూపొందిస్తున్నట్లు తెలుపారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పదవతరగతి విద్యార్థులందరు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డిఈఓ తెలిపారు. ప్రేరణ అవగాహన సదస్సు ధర్మాపూర్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య అధ్యక్షత వహించారు. సి.యం.ఓ బాలు యాదవ్, ఏ. యం. ఓ దుంకుడు శ్రీనివాస్ మహబూబ్ నగర్ గ్రామీణ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేంకటేశ్వరమ్మ, యం.డి. ఖాజా రవీందర్ గౌడ్ యం.డి. రహమాన్ ఉష వెంకటమ్మ సువర్ణ మండల విద్యాశాఖ అధిగారి జయశ్రీ విషయ నిపుణులు టి ఎన్. శ్రీధర్ మంజుల, ఫసియోద్దీన్ సుధాకర్, మోహన్ రెడ్డి గుముడాల చక్రవర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మహబూబ్ నగర్ గ్రామీణ ఉన్నత పాఠశాలలకు సంబంధించిన 348 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ ప్రధాన సందేశం ఇచ్చి విద్యార్థులకు ప్రేరణ కలిగించారు.

## పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడుగా రాత్లవత్ రాముడు నాయక్ ఎన్నిక



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) నూతన కార్య వర్గం ఎన్నికైంది. సంఘ సర్వసభ్య సమావేశం సోమవారం ఖైరతాబాద్ లోని రంగారెడ్డి జిల్లా పరిషత్ సమా వేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ, 33 జిల్లాల నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. అందులో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గా రాత్లవత్ రాముడు నాయక్ ఎన్నికైనారు. అనంతరం పలు తీర్మానాలు ఆమోదించారు. సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంచి రెడ్డి అనంతరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడిగా గార్లపాటి ఉమాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డా. పర్వతి సత్యనారా యణ, గౌరవాధ్యక్షులుగా పాతూరు రాజిరెడ్డి, నాగుల వంచ చంద్రశేఖరరావు, ప్రత్యేక సలహాదారులుగా జి. జనార్ధన్రెడ్డి, పులి దేవేందర్, క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిగా ఎస్. యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా తిరుపతి రెడ్డి, వై. వీరశంకర్, ప్రచార కార్యదర్శిగా మన్నె చంద్రయ్య ఎన్నికై.. ప్రమాణ స్వీకారం చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఆచార్య కోదండరాం, హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యారు.

# ప్రయోగాలలోప్రతి టీచర్ శాస్త్రవేత్తగా ప్రతిబింబించాలి



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో టెక్ మహీంద్రా సైన్స్ అకాడమీ మరియు డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ సహకారంతో జిల్లా సైన్స్ మ్యూజియంలో మూడురోజుల పాటు (ఈనెల 6 నుండి 8 )వరకు బయోలాజికల్ సైన్స్, ఫిజికల్ సైన్స్ టీచర్ల హాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ ఎక్స్పెరిమెంటల్ ట్రైనింగ్ ముగింపు సమావేశంలో డిఈఓ రవీందర్ మాట్లాడుతూ ప్రతి సైన్స్ టీచర్ తన బోధనలు ప్రయోగాలను కచ్చితంగా చేసి చూపించాలని, దీంతో విద్యార్థులకు ఆదర్శవంతమైన ఉపాధ్యాయుడిగా నిలబడగలరు అని తెలియజేశారు. నేటినుండి ట్రైనింగ్ పొందిన పాఠశాలల యందు మీ చేత విద్యార్థుల నుండి అద్భుతమైన ఫలితాలను ఉపాధ్యాయులు రాబట్టాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థి ప్రయోగాలు చేసే సమయంలో ఉత్సాహంగా ఉల్లాసంగా నేర్చుకునే విధంగా ఉండాలని అప్పుడే విద్యార్థి నిజమైన ఆనందాన్ని ప్రయోగాలు పొందుతాడని ఈసందర్భంగా తెలియజేశారు. జిల్లా సైన్స్ మ్యూజియంను సైన్స్ సబ్జెక్టు టీచర్ల యొక్క అన్ని కార్యక్రమాలకు వేదికగా నిలబెట్టేందుకు మనకున్న ఒక మంచి అవకాశం గా మలుచుకోవాలని సూచించారు. ఇంత అద్భుతమైన సైన్స్ మ్యూజియం తెలంగాణ రాష్ట్రంలో మరి ఎక్కడా లేదని, దీనిని అన్ని పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంత మంచి ప్రయోగాల విజ్ఞానాన్ని అందించిన టెక్ మహీంద్రా అకాడమీ ప్రతినిధులను డిఈఓను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి. శ్రీనివాస్, సీఎమ్ఓ బాలు యాదవ్, ఏమో దుంకుడు శ్రీనివాస్, టెక్ మహీంద్రా ప్రతినిధులు స్రవంతి, సత్యానంద్, డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ మరియు బయోలాజికల్ సైన్స్ ఫోరం, ఫిజికల్ సైన్స్ ఫోరమ్ ల బాధ్యులు జనార్దన్ రెడ్డి, శ్రీకాంత్ ,నరసింహులు గౌడ్, ఆనంద్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు తరలిన అయ్యప్ప భక్తులు



లింగాల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన లింగాలలో అయ్యప్ప ఆలయంతో సోమవారం ఇరుముడి కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. కేరళ రాష్ట్రంలో వెలసిన అయ్యప్పస్వామిని 41 రోజులపాటు కఠినమైన నియమనిష్టలతో దీక్షలు తీసుకున్న అయ్యప్పస్వాములు సామూహికంగా ఉదయం పడిపూజ నిర్వహించారు. అనంతరం గురుస్వాములు భగవాన్, శ్రీనివాసులు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అల్లే అల్లూరి సహకారంతో అన్నదానం చేశారు. అయ్యప్ప స్వాములు, భక్తుల శరణు ఘోష సంకీర్తనలతో దేవాలయ ప్రాంగణం మారు మ్రోగింది.

# చెరుకూరు గ్రామ విజయ డైరీ అధ్యక్షునిగా బాలయ్య కురుమ



**వెల్దండ.** మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో సోమవారం విజయ డైరీ. గ్రామ కమిటీ అధ్యక్ష ఎన్నిక . మండల బి ఎం సి ఇన్చార్జి కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో. బాలయ్య కురుమ. కుమార్. పోటీ చేయగా. బాలయ్యకు 14 ఓట్లు ఎక్కువ రావడంతో ఆయన ఈ ఎన్నికల్లో గెలుపొందారు. అదేవిధంగా ఈ కమిటీలో డైరెక్టర్లను పదిమందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా బాలయ్య కురుమ .మాట్లాడుతూ రైతుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అలీయోద్దీన్. చంద్రమౌళి. చెన్నారం చంద్రమౌళి. యాదయ్య. దొడ్ల జంగయ్య. చిన్నకొండల్. రమేష్. బిక్షపతి. బాలకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# ఉచిత ప్రయాణం వలన ఆర్టీసీ గౌరవాన్ని, ప్రతిష్టను పెంచుతుంది

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రైస్‌మిల్లు అసోసియేషన్ భవనంలో జరిగిన టీఎస్‌ఆర్టీసి ఐఎన్టి యుసి ఎస్డబ్లుసి విస్తృత స్థాయి సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అతి సామాన్యుడి నుంచి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన వ్యక్తి మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మన ముఖ్యమంత్రి కి ప్రజాసమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంది అని ఆయన చెప్పారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ నాయకుడు అన్ని ప్రభుత్వ వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకున్నా, వాటిని అన్నింటిని ఎదుర్కొని, ప్రజాక్షేత్రంలో ప్రజలను ఒప్పించి మెప్పించి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రేవంత్ రెడ్డి పడిన శ్రమ చాలా గొప్పది అని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ తానై పర్యటించి, ప్రజలు పడుతున్న బాధలను, సమస్యలపైన పూర్తిగా అవగాహన పొందారని, ప్రతి వ్యక్తి కి న్యాయం చేయాలనే ఆయన సంకల్పం అని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాబట్టి న్యాయమైన, ధర్మమైన, సహజమైన మీ సమస్య లను వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్తా అని ఆయన హామీ ఇచ్చారు. మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్ ప్రయాణం వలన ఆర్టీసీ గౌరవాన్ని, ప్రతిష్టను పెంచుతుంది అని ఆయన చెప్పారు. ప్రజల అవసరాలు, ఉద్యోగుల సంక్షేమం మాత్రమే ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని పనిచేస్తుంది అని ఆయన అన్నారు. ఆర్టీసీ ప్రజల ఆస్తి అని, అలాంటి ఆస్తిని ఇంచ్ భూమి అయిన ఆక్రమణకు గురైతే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఒప్పుకోడు అని ఆయన స్పష్టం చేశారు. రవాణా వ్యవస్థ ప్రజలకు ఎంతో అవసరం అని, ఇది అత్యవసర అవసరాలలో ఒకటి గా ఉంది అని ఆయన చెప్పారు. గతంలో దేశానికి తలమానికంగా ఉన్న ఆర్టీసీ ఎన్నో అవార్డులు రివార్డులు పొందింది అని ఆయన గుర్తు చేశారు. కానీ గత పది సంవత్సరాలుగా ఆర్టీసీ అన్ని విధాలా ఆపదలో పడిపోయింది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు వారి అవసరాలకు దాచుకున్న సొమ్మును కూడా కాజేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో మీ అందరికీ సరియైన న్యాయం జరుగుతుందని, మీ సంక్షేమం కోసం నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే నిఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, అసెంబ్లీ కోఆర్డినేటర్ బెక్కరి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జి. హర్షవర్ధన్, టి.రాజేంధర్ రెడ్డి, యం.సురేందర్ రెడ్డి, అమరేందర్ రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ అహ్మద్, డి.గోపాల్, సహాయ కార్యదర్శి సాయిరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజర్ విజయబాబు, జిల్లా బాధ్యులు రాములు, భాస్కర్, శ్రీను, సాయిబాబా, సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల వెడల్పు పనులు చేయకుంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు రాజీనామా చేయండి

## - రోడ్ల వెడల్పు పనులు చేపట్టాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు అఖిలపక్ష ఐక్యవేదిక వినతి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రోడ్ల వెడల్పు పనులు వెంటనే చేపట్టకుంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాలు చేయాలని వనపర్తి అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో రోడ్ల విస్తరణ పై అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆసంఘం నాయకులు మాట్లాడుతూ రోడ్ల విస్తరణ యుద్ధ ప్రాతిపదిక పై పనులను వెంటనే పూర్తి చేయాలని, లేదంటే ఉద్యమం తప్పదని ఆయన తేల్చి చెప్పారు.రోడ్ల వెడల్పు కోసం మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, వైఎస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్,కమీషన్ లు ముందుండి నడిపించారని, ఇప్పుడెందు కు పట్టించుకోలేదని ఆయన విమ ర్శించారు. కానీ మూడు నెలలుగా రోడ్డు వెడల్పు పనులు ఆగిన ఏమి పట్టనట్లు ఉన్నారని ఆయన చెప్పారు. వారు పనులు చేయించకుంటే ప్రజలు తిరగబడతారని ఆయన తెలిపారు. కలెక్టర్ వారికి దిశానిర్దేశం చేసి రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. గతంలో అన్ని పార్టీల సభ్యులు రోడ్డు వెడల్పుకు తీర్మానం చేశారు. అప్పటి ఎక్స్ అఫిషియో సభ్యులు చిన్నారెడ్డి రోడ్డు వెడల్పుకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయించారన్నారు.ఆ తరువాత 2021 సంవత్సరం నుంచి రోడ్డు వెడల్పు కార్యక్రమన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముందుకు నడిపించి 75శాతం పూర్తి చేయించారని ఆయన చెప్పారు. ఇప్పుడు ఎమ్మెల్యే మెగా రెడ్డి గతంలో లాగే నిధులు వచ్చేవరకు మున్సిపల్ నిధులతో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని, మిగతా నిధులు తెచ్చి వనపర్తి రోడ్డు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, టీ జే ఎస్ ప్రధాన కార్యదర్శి ఎండి షఫీ, గాయకుడు మిద్దె నాగరాజు, శివకుమార్, రమేష్, రాములు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



**రేవల్లి మేజర్‌న్యూస్:** రేవల్లి మండల కేంద్రంలో సోమవారం వనపర్తి శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ స్కూల్లో విద్యార్థినిలు ఉపాధ్యాయులు మధ్య మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో కేకు కట్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా మేఘా రెడ్డి జన్మదిన పురస్కరించుకొని, ఆయన ఆదేశం మేరకు మండల కాంగ్రెస్ నాయకుల చేత విద్యార్థినీ అందరికీ ఉచితంగా నోట్ బుక్కులను అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బంగారు శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు సురేష్ యాదవ్, బాలస్వామి, మిద్దె రాములు, సుల్తాన్ అలీ, పరశురాములు, భాస్కర్ రెడ్డి, బాల నాగయ్య, తేజ, ప్రభాకర్ రెడ్డి, మైనార్టీ గ్రామ అధ్యక్షులు హబీబ్ , శేఖర్ రెడ్డి , వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి నాయకులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగింది.



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర కేకులు కట్ చేశారు అనంతరం ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు నాగశేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి బాల పిరు మేస్త్రి బాలయ్య చంద్రశేఖర్ వార్డు సభ్యుడు వెంకటయ్య నరేందర్ శాంతయ్య యాదగిరి శంకర్ నిరంజన్ మేస్త్రి శివ యాదగిరి కిషోర్ కుమార్ సామెల్ పర్వతాలు హుస్సేన్ కురుమూర్తి శివాలు నాగరాజు బుచ్చన్న బాలకిష్టి తదితరులున్నారు.

# గడపగడపకు శ్రీరాముని అక్షింతలు













**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రం లో సోమవారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో శ్రీరాముని అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పురవీధుల గుండా వార్డులలో ప్రతి గడపగడపకు అయోధ్య శ్రీ రాముని ఆలయ చిత్రపటాలను.అక్షింతలను పంపిణీ చేశారు పంపిణీ చేశారు జనవరి 22న జరిగే రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం యావత్ హిందూ సమాజానికి గొప్ప పర్వదినం అన్నారు అక్షింతలను తమ ఇంట్లోనే గుడిలో ఉంచి అయోధ్యలో బలరాముని నూతన విగ్రహ ప్రతిష్ట జరిగిన తర్వాత అక్షింతలను తలపై వేసుకోవాలని హిందూ బంధవులు తెలిపారు.

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజా అనంతరం మహిళలు గడపగడపకు శ్రీరాముని అక్షింతలు పంచుతూ ఈనెల 22వ తేదీన ప్రతి ఒక్కరు పండుగ వాతావరణం లో పాల్గొనాలి అని కౌకుంట్ల మహిళలు తెలిపారు.

●శ్రీరాముని అక్షంతలను ప్రతి గడపగడపకు పంచుతూ ఈనెల 22వ తేదీన ప్రతి ఒక్కరూ పండగా వాతావరణంలో ఉండాలి అని చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు మరియు యువకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల శివానంద చారి దంపతులు, మండల ప్రజలు, మహిళలు యువకులు, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

●శ్రీరాముని అక్షంతలను ప్రతి గడపగడపకు పంచుతూ ఈనెల 22వ తేదీన ప్రతి ఒక్కరూ పండగా వాతావరణంలో ఉండాలి అని చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు మరియు యువకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల ప్రజలు మహిళలు యువకులు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

●ప్రతి ఒక్కరూ పండగా వాతావరణంలో ఉండాలి అని పుట్టపల్లి భజన మండలి సభ్యులు మరియు యువకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మఠం సురేష్ స్వామి పుట్టపల్లి గ్రామ పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ రామచంద్ర నగర్ కాలనీలో యువత ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముల అక్షంతలను ప్రతి గడపగడపకు పంచుతూ ఈనెల 22వ తేదీన ప్రతి ఒక్కరు పండగా వాతావరణంలో ఉండాలి. అనియువకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపిపట్టణఅధ్యక్షులు వాల్మీకిరామకృష్ణ రవి మహేష్‌కాలనీవాసులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోండి

## - ఎక్సైజ్ శాఖ మంత్రిని కోరిన రాజాపూర్ యువకులు



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** రాజాపూర్ మండల కేంద్రంలో ఉన్న మద్యం దుకాణాల యాజమాన్యం అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, మద్యం దుకాణ యాజమాన్యంపై చర్యలు తీసుకుని అధిక ధరలకు మద్యాన్ని విక్రయించకుండా చూడాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును సోమవారం రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు కలిసి వినతి పత్రం అందజేశారు. హైదరాబాదులోని మంత్రి నివాసానికి వెళ్లిన రాజాపూర్ యువకులు వైన్స్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులచేత మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని వారికి మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించినట్లు తెలిపారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావును కలసిన రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన అన్మగళ్ల బుగ్గయ్య, ఆదిత్య, పల్లె జనార్దన్, రాము, రామకృష్ణ, సునీల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు అయోధ్యకు ఆహ్వానము



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య నగరంలో ఈ నెల 22న చేపట్టిన రాములవారి ప్రతిష్టాపన కార్యక్రమానికి మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహగౌడ్‌ను ఆహ్వానించారు సోమవారం అయోధ్య రాములవారి పాదాల వద్ద ప్రత్యేకంగా పూజించిన అక్షంతలను హిందూ ధార్మిక సంస్థల ప్రతి నిధులు తమ చేతుల మీదుగా అందజేశారు పూర్వ విద్యార్థి పరిషత్ నాయకునిగా తనని గుర్తించి హిందూ ధార్మిక సంస్థల ప్రతి నిధులు ఆహ్వానించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో వి హెచ్ పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ జి రాష్ట్ర కార్యదర్శిపండరీనాథ్ జి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పడకుల బాలస్వామి దుర్గా వాహిని రాష్ట్ర కన్వీనర్ వాణి సుకు బాయ్ స్థానిక హిందూ ధర్మ ప్రచార ప్రతినిధులు గంగాధర్ గౌడ్ కావలి వెంకటేష్ ప్రతాప్ రెడ్డి వాటి భీమయ్య వెంకటేష్ నవ్వులే రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు విజయ్ జన్మదినం సందర్భంగా అన్నదానం

## - అన్నదానం నిర్వహించిన బంగారు వెంకటేష్





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** భారత రాష్ట్ర సమితి రాజాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్, రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం రాజపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారు వెంకటేష్ జడ్చర్ల పట్టణ శివారులోని శ్రీ సత్యశ్వర సేవ ఆశ్రమంలో మానసిక వికలాంగులకు, వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అన్నదానం నిర్వహించిన బంగారు వెంకటేష్ తో పాటు జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న విజయ్ కుమార్‌కు ఆశ్రమ నిర్వాహకులు శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఇలా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు సోమవారం నాడు ప్రారంభమయ్యాయి నరేన్ల బుచ్చిరెడ్డి వెంకటమ్మ గార్ల స్మార్త కార్తం పోటీలు నిర్వహించబడుననిఈ పోటీలను రేవల్లి గోపాల్పేట కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్య శీలా రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు మొత్తం 20 టీములు పోటీల్లో పాల్గొన్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు మొదటి బహుమతి 30000 రూపాయలు షీల్డ్ రెండో బహుమతి 20000 రూపాయలు షీల్డ్ అందజేయున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ సురేష్ గౌడ్ మెడికల్ రాజు సుధాకర్ రెడ్డి విష్ణు శ్రీనివాస్ రెడ్డి విష్ణు రాములు రామచందర్ రవి అనిఫ్ రమేష్ యుగంధర్ రెడ్డి ఉన్నారు.

# బడి బయటి పిల్లల సర్వే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల మండల పరిధిలోని వీరపురం గ్రామంలో సి.ఆర్.పి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు మోహన్ తో కలసి సోమవారం బడి బయటి పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బడి బయటి పిల్లలను గుర్తించి తలి దండ్రులకు, పిల్లలకు చదువు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ స్మైల్ టీం అధికారులు, ఎస్సై, కానిస్టేబుల్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా లెక్చరర్ల నూతన అధ్యక్షుడుగా డి రాజు



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా జూనియర్ లెక్చరర్ల నూతన అధ్యక్షుడిగా డి రాజు ఎంపికయ్యారు రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్న తెలిపారు. సోమవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లాలోని జూనియర్ లెక్చరర్ల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. 1. జిల్లా అధ్యక్షుడిగా డి రాజు, సివిక్స్( అల్లంపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్) 2. జనరల్ సెక్రటరీ న లన్న, సివిక్స్( గద్వాల ప్రభుత్వ జూనియర్ కాలేజ్) 3. ఉపాధ్యక్షులు జి. శేఖర్, తెలుగు( కో ఎడ్యుకేషన్ గద్వాల) 4. ట్రెజరీ, రవి, సివిక్స్ లెక్చరర్( ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ధరూర్) 5. సెక్రటరీ, శ్రీమతి తులసి, హిస్టరీ( ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ధరూర్) 6. హానబుల్ అడ్వైజర్, కె .నరసింహులు, కామర్స్,( ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మల్దకల్) 7. హానబుల్ అధ్యక్షులు, బి శ్రీనివాసులు, ఇంగ్లీష్( ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మనపాడు) లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారని తెలిపారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా, నరేష్ జువాలజీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఐజ, రఘువీర్ జువాలజీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అల్లంపూర్, చలపతి రెడ్డి ,కెమిస్ట్రీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఐజ, రాజేష్ ,కామర్స్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ధరూర్ ,లను ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్న తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా నూతన జూనియర్ లెక్చలర్ కమిటీ ఎంపిక కావడంతో జిల్లాలోని ఉన్న ఆయా ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లు వీరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో వివిధ ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో పనిచేస్తున్న జూనియర్ లెక్చలర్ల సమస్యలపై పోరాడుతామని జోగులాంబ గద్వాల జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎంపికైన డి రాజు తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వెల్దండ, పోచమ్మ తండా, తుమ్మలకుంట తండా, రాచూర్ తండా, కొట్ర, కిష్టం పల్లి, వంగూరు, చారకొండ లలో సోమవారం ఎస్ టి ఎఫ్ ఎక్సైజ్ సూపరిండెంట్ ప్రదీప్ రావు ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. 49 లీటర్ల సారా, 615 కిలోల నల్ల బెల్లం, 200 కేజీల ఆలం సీజ్ చేసి, 450 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసినట్లు ప్రదీప్ రావు తెలిపారు. ఎనిమిది మందిని అరెస్టు చేయడం జరిగిందని, గుడుంబా తయారు చేస్తున్న పాత నేరస్తులపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఆయన వెల్లడించారు. దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్వంత భవనాలు నిర్మించుకోరా

### - ఇంకా అద్దె ఇండ్ల లోనే కార్యాలయాలు




**రేవల్లి మేజర్‌న్యూస్:** రేవల్లి మండలం కొత్త మండలంగా ఏర్పడి ఎనిమిదవ సంవత్సరం లో వస్తున్నా,ఇంకా మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు మాత్రం అద్దె భవనంలోనే కొనసాగుతున్నాయి. అరకొర సౌకర్యాల మధ్య పాలన కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. సరైన వసతులు లేక ఉద్యోగులకు, ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. శాశ్వత భవనాలు కొన్ని మండలల్లోనే నిర్మాణాలు జరుగుతున్నాయి.కానీ రేవల్లి మండలంకేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ మాత్రం అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నారు. మౌలిక వసతులు లేకపోవడంతో, ప్రజలు వచ్చే పనుల కోసం అవస్థలు పడుతున్నారని. మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తే కూర్చోవడానికి స్థలం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త భవనాల కోసం స్థలంలో శంకుస్థాపన చేసినప్పటికీ శాశ్వత భవనం నిర్మించడానికి వెనుకాడుతున్నారు. పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయలు వ్యక్తిగత ఇళ్ళ లోనే నడుస్తున్నాయి. ఇప్పటి వరకు కూడా అద్దెలో ఉంటూ నెల నెలా కిరాయి కడుతూ ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో కొత్తగా జిల్లాలు, మండలాలు ఏర్పడిన మన మండలంలో మాత్రం ప్రభుత్వ కార్యాలయాలు అద్దెలోనే ఉంటున్నాయని ప్రజలు చిచి సిగ్గుచేటు అంటూ నవ్వుకుంటున్నారు. స్వంత భవనాలు నిర్మించుకో రా అని.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడింది ఇప్పుడన్నా మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయలకు భవనాలను అందుబాటులోకి తేవాలంటూ ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులు.. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - కళాబృందంచే అవగాహన కల్పించిన పోలీసులు, కళాబృంద సభ్యులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు, కళాబృంద సభ్యులు పోలీసు సురక్ష కళాబృందంచే అవగాహన కల్పించారు. రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు ప్రజలకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాల పై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు, కళాబృందం సభ్యులు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుళ్లు ఆనంద్ కుమార్, సుదర్శన్, ఎం.కృష్ణ, సువర్ణ, గ్రామ ప్రజలు, యువకులు కళాబృందం సభ్యులు రాములు తదితరులు పాల్గొన్నారు.

## 6ఏ కేసు నమోదైన రైస్ మిల్లు కు సీఎంఆర్ కేటాయించిన అధికారులను సస్పెండ్ చేయాలి

### - ప్రజావాణిలో కలెక్టర్‌కు బీజేపీ ఫిర్యాదు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి లో 6 ఏ కేసు నమోదైన రైస్ మిల్లుకు సీఎంఆర్ కేటాయించిన అధికారులను, ప్రమేయం ఉన్న ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌చార్జీ పెద్దిరాజు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి లో బీజేపీ నాయకులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మామాట్లా డుతూ అనుమతులు లేని రైస్ మిల్లుకు 2022- 23లో అక్రమంగా సీఎంఆర్ కేటాయింపుపై బిజెపి పోరాటం చేయగా ప్రభుత్వం సీఎంఆర్ కేటాయింపును రద్దుచేసి మిల్లు యజమానులపై 6 ఏ కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు.అయితే, ఆ రైస్ మిల్లుకు 2023-24 లో ఏవిధంగా సీఎంఆర్ కేటాయించారని ఆయన ప్రశ్నించారు. వనపర్తి సింగిల్ విండో చైర్మన్ బి వెంకట్రావు సతీమణి బి శారదమ్మ కు చెందిన చిట్యాల గ్రామంలోని లక్ష్మీ నరసింహ రైస్ మిల్ పేరిట గత సంవత్సరం నిర్మాణంలో ఉన్న రేకుల షెడ్డు కు సీఎంఆర్ కేటాయించిందన్నారు. దీనిపై బిజెపి పార్టీ క్షేత్ర పరిశీలన చేసి మిల్లులో ఏ విధమైన యంత్రాలు గాని, రైస్ మిల్లు కు అవసరమయ్యే విద్యుత్ సదుపాయం కూడా లేదని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అందుకు జిల్లా కలెక్టర్ సిఎంఆర్ ను రద్దుపరిచి ఇషాన్ ఆగ్రో ట్రేడర్స్, మాందాపూర్ వారికి బదిలీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అక్రమానికి పాల్పడిన లక్ష్మీనరసింహ యాజమాన్యంపై 6 ఏ కేసు నమోదు చేసి భవిష్యత్తులో సీఎంఆర్ కేటాయింపులు జరగబోవని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత సంవత్సరం 2023-24 కు గాను 6 ఏ కేసు నమోదైన రైస్ మిల్లుకు పౌర సరఫరాల శాఖ నియమాలను ఉల్లంఘించి సీఎంఆర్ కేటాయించారని ప్రభుత్వ నియమాలు ఉల్లంఘించిన అధికారులపై విచారణ జరిపించి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులకు కాపాలధారుగా ఉండాల్సిన ప్రజా ప్రతినిధులు చట్టాన్ని ఉల్లంఘించి అడ్డదారుల్లో అక్రమంగా సీఎంఆర్ పొందిన ప్రజా ప్రతినిధులను పదవుల నుండి వెంటనే సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వరరెడ్డి, పి విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు కాటమొని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## తెలంగాణ అథ్లెటిక్స్‌లో 3బంగారు పథకాలు సాధించిన వ్యాయామ ఉపాధ్యాయుడు




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మాస్టర్ గేమ్స్ అసోసియేషన్ తెలంగాణ అథ్లెటిక్స్ లో మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఏం శివశంకర్ రాష్ట్రస్థాయిలో 5000 మీటర్ల పరుగు పందెంలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని,800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం కైవసం చేసుకొని బంగారు పథకాన్ని ట్రిబుల్ జంప్ లో ప్రథమ స్థానం పొంది బంగారు పథకాన్ని, అదేవిధంగా లాంగ్ జంప్ లో రజత పథకాన్ని సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కె లక్ష్మారెడ్డి సలహాదారులు కే రఘురాం రెడ్డి సోమవారం తెలిపారు. మూడు బంగారు పతకాలను సాధించిన శివకుమార్ ను పాఠశాల కరస్పాండెంట్ సలహాదారులు ప్రిన్సిపల్ ప్రభాకర్ ఉపాధ్యాయులు పాషా కిషోర్ కార్తీక్ మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పి.ఆర్.టీ.యూ.టీ.యస్. మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**ఊట్కూర్ మండలం మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయం ఊట్కూర్‌లో పి.ఆర్.టీ.యూ.మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి నారాయణ రెడ్డి,జెడ్పీటీసీ అశోక్,జిల్లా సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో పవిత్రమైన ఉపాధ్యాయులకు సంబంధించిన అందులో ఎక్కువ మంది ఉపాధ్యాయుల సభ్యత్వం కలిగిన పి.ఆర్.టీ.యూ.సంఘం క్యాలెండర్ ఆవిష్కరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నాము అని మన మండలాన్ని విద్యారంగంలో ముందు వరుసలో ఉంచి, విద్యలో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలపాలి అని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పరితపించే ఏకైక సంఘం పిఆర్‌టీయూ సంఘం, ఉపాధ్యాయుల శ్రేయస్సునే ఏకైక ఎజెండాగా కలిగిన సంఘం పిఆర్‌టీయూ నాడు- నేడు - రేపు ఉపాధ్యాయుల కోసం పనిచేసిన, పనిచేస్తున్న సంఘంపి, ఆర్‌టీయూ మాత్రమే అని గతంలో లాగే ఈ సంవత్సరం కూడా ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలు అయిన పదోన్నతులు, బదిలీలు, 317 జీ. ఓ వంటి సమస్యల పైన సామరస్య పూర్వకంగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్, %వీజూ% వెంకటయ్య మండల అధ్యక్షులు కె శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు, అబ్దుల్ గఫార్, సత్యపాల్, విజయ్ కుమార్, ఆనంద్, సురేష్, గోవర్ధన్, సునంద, శ్రీవిద్య, భ్రమరాంబ, శశిరేఖ, ఫజల్, సలాం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపిర్యాదులను పెండింగ్ లేకుండా చూడాలి



**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లాలోవచ్చే ప్రజా పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా తక్షణమే పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఏం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారులు మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని, సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని , వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల వారిగా వచ్చే ప్రధాన సమస్యల దరఖాస్తు లను తగ్గించాలని అధికారులకు ఆదేశించారు. ధరణి సమస్యలపై, భూ సంబంధిత సమస్యలపై, విద్య శాఖ 8, వికలాంగులు, వితంతువులు 3, వృద్ధాప్య పింఛన్ల 6, వివిధ శాఖ లకు సంబంధించి మొత్తం 165 ప్రజా ఫిర్యాదులు అందాయని, వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు నిషిత పరిశీలన చేసి వారం లోపు పూర్తి చేయాలనీ, ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం జిల్లా అధికారులు అందరూ ఉదయం 10.30 గంటలకు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరు కావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని జిల్లెల్ల, యంగం పల్లి గ్రామాలలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్, జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఆరోగ్యవంతంగా, పాడి పంటలతో సుఖ సంతోషాలతో అమ్మవారు ఆశీస్సులు ఇవ్వాలని కోరారు, ఉప్పల వెంకటేష్ ను ఇరు గ్రామాల సర్పంచులు జంగయ్య, శ్వేత యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ శోభ శేఖర్ రెడ్డి, గ్రామ ప్రజలు శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, పూరి రమేష్, నర్సంపల్లీ సర్పంచ్ హన్మ నాయక్, బిఆర్ఎస్ యూత్ విభాగం వట్టేపు కిషోర్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి అర్జీలను తుక్షణమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్సునంద్ లాల్ పవార్





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ప్రజావాణి అర్జీలు తక్షణమే పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులనుఆదేశించారు. సోమవారం ఐడిఓసి ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ పౌరుల నుండి వచ్చిన ప్రజావాణి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను పరిశీలించి కొన్నిన్నింటిని అక్కడే పరిష్కరించి మరికొన్నింటిని సంబంధిత జిల్లా అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతు అయా శాఖల్లో తమ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణిలో మొత్తం 43 అర్జీలు వచ్చినట్లు తెలిపారు.

# యువత చేతిలో దేశ భవిష్యత్తు

**- స్వచ్ఛందగా యువత సమాజ సేవలో ముందుండాలి**

**- కస్తూర్బా, ఉన్నత పాఠశాలల విద్యార్థుల మధ్య జన్మ దిన వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి**








**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** యువత చేతిలో దేశ భవిష్యత్తు ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.సోమవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఆయన సతీమణి శారదా రెడ్డి లు వనపర్తి సెగ్మెంట్ లోని అన్ని మండలాల పార్టీ నాయకుల, కార్యకర్తల, విద్యార్థుల మధ్య ఎమ్మెల్యే తన జన్మ దిన వేడుకలు జరుపుకున్నారు. ముందుగా ఖిలఘనపుం మండలం గట్టుకాడి పల్లి గ్రామ వెంకటేశ్వర దేవాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ,అయన సతీమణి శారదా రెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల్లో విద్యార్థినీల, ఉపాధ్యాయుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అదే విధంగా విద్యార్థినీలకు, ఉపాధ్యాయుల, సిబ్బంది కి కేక్‌తో పాటు పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రి లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి ధ్రువపత్రాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పెద్ద మందడి మండలం వెల్టూరు గ్రామంలో కేక్ కట్ చేసి ఆతర్వాత రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు నోట్ బుక్ లు పంపిణీ చేశారు. పెబ్బేరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రక్త దానం చేశారు. వనపర్తి చేయూత అశ్రమంలో ఎమ్మెల్యే బాలబాలికలతో కలసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒకే దగ్గర తన జన్మ వేడుకలు జరుపుకోకుండా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో తిరుగుకుంటూ నాయకుల, కార్యకర్తల,ప్రజల, విద్యార్థుల మధ్యన తన జన్మ దిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అయితే, గతంలో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి తన జన్మ దిన వేడుకలను వనపర్తి జిల్లా కేంద్రంలో నే పెద్ద ఎత్తున పార్టీ నాయకుల, కార్యకర్తల, అధికారుల మధ్యన ఆర్భాటంగా జరుపుకునే వారు. ఆయన మాదిరిగానే ఎమ్మెల్యే మేఘారెడ్డి తన జన్మ దిన వేడుకలను జరుకుంటారని భావించారు. కానీ, అందుకు భిన్నంగా ఏలాంటి అంగు, ఆర్భాటం లేకుండా ప్రజల మధ్య నే ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు జరుపుకోవడం కొసమెరుపు. ఎమ్మెల్యే జన్మ దిన వేడుకల్లో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, సత్యశీలా రెడ్డి, సతీష్ కుమార్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** దొడ్డలోని పల్లి, ఎర్రసత్యం కాలని లోని మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఈ రోజు టి.రాంచంద్రారెడ్డి యన్ఆర్ఐ పెవీలియన్ క్రీడాకారుల డ్రెస్సింగ్ రూమ్ మరియు ఆఫీసు కార్యాలయం గదులను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. దేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి జిల్లా క్రీడాకారులు ఎదుగాలి అని ఆయన ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ వెనుకబడిన జిల్లా అయిన క్రీడలలో మాత్రం వెనుకబడిన జిల్లా కాదు అని ఆయన చెప్పారు. రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆయన క్రీడాకారులను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర క్రీడలకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన అన్నారు. క్రీడాకారులకు మౌళిక సదుపాయాలు కల్పించడం పైన గత ప్రభుత్వం వివక్ష చూపించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో క్రీడాకారులకు మంచిరోజులు తెస్తామని ఆయన తెలిపారు. హెచ్ సి ఎ మహబూబ్ నగర్ క్రికెట్ కు తోడుగా ఉండాలని ఆయన కోరారు. పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందజేస్తా అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి ఎం అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, దేవరాజ్, మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు పి.సురేష్ కార్యదర్శి యం.రాజశేఖర్,టి.రాజేంధర్ రెడ్డి సిరాజ్ ఖాద్రీ, సీనియర్ న్యాయవాది మనోహర్ రెడ్డి, యం ప్రవీణ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాధవి దంపతులు, కుటుంబ సభ్యులు, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, జడ్పిటిసి భరత్ ప్రసాద్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, ఎజాస్, బాలు నాయక్, హుమ్లి హనుమ నాయక్, లక్ష్మీ రాంరెడ్డి, చందన శ్రీధర్ రెడ్డి, విజయలక్ష్మి బుచ్చయ్య, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆశాదీప్ రెడ్డి, రమణారెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సతీష్, సంజీవ్ యాదవ్, శేఖర్, గోపాల్, జిల్లెల్ల రాములు, పాండురంగారెడ్డి, సురేందర్ రెడ్డి, జమ్ములు శ్రీకాంత్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.